# Government strongly condemns vandalisation of Mahatma Gandhi's statue in Davis, California, USA

January 30, 2021

# యూఎస్ఏలోని కాలిఫోర్నియా రాష్ట్రానికి చెందిన డేవిస్‌లో మహాత్మా గాంధీ విగ్రహం విధ్వంసాన్ని తీవ్రంగా ఖండించిన ప్రభుత్వం

జనవరి 30, 2021

కాలిఫోర్నియాలోని డేవిస్ నగరం సెంట్రల్ పార్క్‌లో 28 జనవరి 2021న మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. 2016లో ఈ విగ్రహాన్ని భారత ప్రభుత్వం డేవిస్ నగరానికి బహుమానంగా ఇచ్చింది.

శాంతి మరియు న్యాయానికి సంబంధించి విశ్వవ్యాప్త గౌరవ చిహ్నానికి వ్యతిరేకంగా చేసిన ఈ ద్వేషపూరిత మరియు హేయమైన చర్యను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది.

వాషింగ్టన్ డీసీలోని భారతీయ రాయబార కార్యాలయం ఈ ఉదంతాన్ని యూఎస్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లింది. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఈ దుశ్చర్యకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారతీయ కాన్సులేట్ జనరల్ కూడా ప్రత్యేకంగా ఈ అంశాన్ని డేవిస్ నగర పాలకులు అలాగే దీనిపై దర్యాప్తులు మొదలుపెట్టిన స్థానిక పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఉదంతం పట్ల డేవిస్ నగర మేయర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు అలాగే దీనిపై తాము విచారణ ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ విధ్వంస చర్యను స్థానిక భారతీయ సంఘాలు కూడా ఖండించాయి.

ఈ విధ్వంస చర్య ఆమోదనీయం కాదని యూఎస్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది, అలాగే ఈ నేరానికి పాల్పడిన వారిపై సాధ్యమైనంత త్వరగా చట్టప్రకారం చర్యలు ఉంటాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

**న్యూఢిల్లీ**

**జనవరి 30, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.